

సూరిశాస్త్రి ఒక్కడూ చీకట్లో కూర్చున్నాడు.

రోజంతా ఏడ్చిన కళ్ళు ఎరుపెక్కిపొంగేయి. చెంపలమీద కన్నీళ్ల చారలు కట్టేయి. మరి ఏడవ డానికి వోపికలేదు. తండ్రి ఏనాడో పోయేడు. ఆరోజే తల్లి కూడా చచ్చిపోయింది.

ఊళ్లో కొందరు "అయ్యోపాపం!" అన్నారు.

మరికొందరు "శనిగొట్టు వెధవ! అమ్మనీ, నాన్ననీ కూడా పొట్టపెట్టుకున్నాడు" అన్నారు.

మేనమామ బహిరంగంగా ఏమీ అనలేదు. బాగా చీకటి పడ్డాక వంటింట్లో భార్య దగ్గర కూర్చొని, "ఏమే. మరి వీడి సంగతేలా?" అన్నాడు.

"అదే నేనూ ఆలోచిస్తున్నాను. ఇహ ఆ జన్మాంతం వీడు మనకి గుదిబండలా వేలాడుతూ ఉంటాడు" అంది.

"పోనీ ఇకమీదట వాడిదారి వాణ్ణి చూసుకో మంటే?"

"ఎలా అంటాం? వాడి అమ్మ తాలూకు పొలం ఉందిగా?"

"కుర్ర వెధవ. వాడికీ సంగతి ఎలా తెలుస్తుంది"

"వాడికి తెలియకపోతేనేం? ఊరివాళ్లకి తెలుసుగా? వీడు తిన్నగా పినతండ్రి దగ్గర చేరేడంటే ఆయన వీణ్ణి మెల్లిగా దువ్వి ఆ పొలం కాస్తా తన పేర రాయించేసుకుంటాడు."

"పోనీ మన దగ్గరే పడిఉండనీ. మరో అయి

బారు సంవత్సరాలపోతే మన సితనిచ్చి పెళ్ళి చేసే ప్లాను. కట్నం కానుకలబాధ తప్పుతుంది.''

''బాగు బాగు. ఇదా మీరు ఆఖరికి తేల్చింది? వెల్లకన్నా, కోతిమొహమూ. ఈ దిక్కుమాలిన వాడికి బంగారంలాంటి నా కూతుర్ని ఇస్తావా? వెళ్ళి ఎలాగైనా పట్నం తరిమేసి వూళ్ళో అంద రితో పారిపోయేడని చెప్పండి.''

''మెల్లిగా మాట్లాడూ! గోడలకి చెవులుంటాయి'' అన్నాడు మేనమామ.

గోడలకి చెవులేకాదు. కన్నాలుకూడా ఉన్నాయి. ఆ ఇంటి గోడలన్నీ మట్టి గోడలు. అతనికి బోలెడు ఆస్తి ఉన్నా, పై వూరివాళ్ళకి బీదవాడుగా కనిపిస్తాడు.

''చాలా నిరాడంబరమైన మనిషి'' అంటారు అతని అంతరంగికులు.

''పరమలోభి'' అంటారు వూళ్ళో వాళ్ళు.

ఆ మంటిగోడకి చేరబడి పెరట్లో కూర్చున్న సూరిశాస్త్రికి వాళ్ళిద్దరూ అనుకున్న మాట లన్నీ వినిపించేయి. అర్ధరాత్రిదాకా ఆలోచించి, ఆలోచించి చివరికి ఒక నిర్ధారణకి వచ్చాడు. అక్కడి నుంచి కదిలాడు. తెల్లవారేసరికి దగ్గరలోఉన్న పట్నం చేరుకున్నాడు.

రైల్వే ప్లాటుఫారంమీద ఒక బండీఉంటే అది ఎక్కాడు. ఆ బండీ పోయి, పోయి కలకత్తాలో ఆగింది. అక్కడదిగిపోయాడు సూర్యం. పుట్టి నప్పటినుంచి పల్లెటూరు వాతావరణంలో పెరిగిన సూర్యానికి హౌరా ప్లాటుఫారంచూస్తే భయం వేసింది.

ప్లాటుఫారం బయటకొచ్చిచూస్తే సుదూరంలో ఒక పెద్ద వంతెన కనిపించింది. జనమంతా ఆ వంతెనవైపు నడుస్తుంటే అటువైపు పడి చాడు. వంతెన దాటిన తర్వాత ఎటుపోవాలో తెలియ లేదు. ఎదురుగా ఒక దుకాణంఉంది. అందులో ఒకడు పూరీలు చేస్తున్నాడు. రోడ్డుమీద ఒక బల్లమీద అయిదారుగురు కూర్చొని ఆకుల్లో వాటిని వేయించుకొని తింటున్నారు. పక్కనే ఒక పెద్ద కుంపటిమీద మరొకడు టీ తయారు చేసి, మట్టి పాత్రలలో టీ పోసి అమ్ముతున్నాడు.

పూరీలవాసన తగలగానే సూర్యానికి ఆకలి వేసింది. సాయంత్రందాకా అలానే నిల్చున్నాడు. చీకటి పడుతుంటే ఎవడో సూర్యం తలమీద ఒక హోల్డాలూ, చేతిలో సూటుకేసూపెట్టి హౌరా స్టేషన్‌దాకా నడిపించి, అర్ధరూపాయి చేతిలో పెట్టి పోయేడు. అటువంటి బేరమే మరొకటి తగిలి మరో అర్ధరూపాయితో తిరిగి పూరీల దుకాణం దగ్గర చేరాడు. పూరీలూ, కూరా తిని, మిగతా డబ్బు దుకాణంవాడి చేతులోపెట్టి ఆ రాత్రికి అరుగుమీద పడుకోడానికి అనుమతి సంపాదించాడు సంజ్ఞల ద్వారా.

దుకాణంవాడు సూర్యాన్ని ఏవేవో అడిగాడు. భాష రాదని సూర్యం చేతులతో చెప్పేడు.

''మద్రాసీ?'' అన్నాడు దుకాణంవాడు.

తల అడ్డంగా ఆడించాడు సూర్యం.

''తెలంగీ?'' అన్నాడు.

అవునని తల ఆడించాడు సూర్యం. మరో అర గంటకి ముసలివాడొకడు నూనె సీసా ఒకటి పట్టుకొని దుకాణం దగ్గర కొచ్చాడు. దుకాణంవాడు వాడికేదో బంగాళీలో చెప్పాడు. ముసలాడు నవ్వాడు. సూర్యంవైపు తిరిగి తెలుగులో,

''నువ్వు మా దేశం వోడివా కుర్రోడా?'' అన్నాడు.

సూర్యానికి ప్రాణం లేచివచ్చింది. అవునన్నాడు.

''ఇక్కడేం సేత్తన్నావ్?'' అన్నాడు.

సూర్యం జవాబు చెప్పలేదు.

''ఇంటికాడినించి పారిపోయొచ్చేవా?'' అన్నాడు.

ఊ కొట్టేడు సూర్యం. దుకాణంవాడిచ్చిన టీ తాగుతూ సూర్యానికో పిడత టీ ఇప్పించేడు ముసలాడు. ఇద్దరూ టీ తాగాక ''మా ఇంటికి పద'' అన్నాడు.

''ఎందుకూ?''

ఎందుకూ ఏటి ఎ (రి మొ గ వా? ఇక్కడేటి సేత్తావు. ఇది కలకత్తా పట్నం! తెలుసా! మన తెలుగూరు అనుకుంటున్నావ్ గావాల్ని. పదపద. ఆలిస్సం అయితే ఆకరిబస్సు వెళ్ళిపోద్ది'' అని సూర్యాన్ని తీసుకొని బస్సుస్టాండు దగ్గరకి వెళ్ళాడు. బస్సెక్కి ఇద్దరూ కిద్దర్‌పూర్‌లో దిగారు.

''ఇంతలేసి పడవలన్నీ ఊల్లోకి ఎలా వచ్చేయి?'' అన్నాడు. సూర్యం, కిదర్‌పూర్‌లోని వంతెన దాటుతూ. ముసలాడు నవ్వాడు.

''ఈ కలకత్తా సంగతి నీ కప్పుడే తెలిసిపోతదా? కొన్నాళ్ళపోతే నీకే అంతా బోధ ఆవుది'' అన్నాడు.

గోనె సంచులు తయారుచేసే కంపెనీ జాగాలోకి వచ్చేరు

''ఈ మిల్లులోనే నా అల్లుడు సర్దార్‌గా పని చేత్తన్నాడు. వారానికి ముప్పై రూపాయలు లెక్కుకుంటాడు'' అనాడు గర్వంగా ముసలాడు ''ఆ డింటోనే నేనూ, నా భార్యా ఉంటున్నాం.''

లాబర్ కొలనీలో గస్తీ తిరుగుతున్న గూర్ఖావాడితో ''సలాంభయ్యా!'' అన్నాడు ముసలాడు.

''ఏ కోన్‌హై?'' అన్నాడు గూర్ఖావాడు

''హమారా బేటాకా భాయ్‌హై'' అనాడు. ముసలాడు.

''ఆడికి నువ్వు నా తమ్ముడి కొడుకువని చెప్పేను. ఎవాలో వోరడిగినా అలాగే సెప్పు. పైవోళ్ళు ఈ వాడలోకి రావడానికిల్లేదు'' అన్నాడు సూర్యంతో.

ఒక ఇంటిదగ్గరవెళ్ళి తలుపు తట్టేడు. భార్య తలుపు తీసింది. అల్లుడూ, కూతురూ కూడా మేలుకునే ఉన్నారు.

''ఈ కుర్రోడెవడు మావా?'' అనాడు అల్లుడు.

''ఎవడో నాకేటి తెల్సు? హరిసన్ రోడ్డులో కుండూ దుకాణంకాడ తచ్చాడుతుంటే లాక్కొచ్చాను''

''కూడు తిన్నావా?'' అన్నాడు అల్లుడు. జవాబు చెప్పబోతూంటే పెద్ద ఆవలింత వచ్చింది సూర్యానికి. ఆవలింత పూర్తిచేసి ''తిన్నాను'' అన్నాడు.

''నిద్దరొస్తోందిగావాలి. తొంగో. ముచ్చట్లు రేపు సెప్పుగుందాంలే'' అన్నాడు అల్లుడు. ఆ చిన్న గదిలో ఒకమూల బొంత ఒకటివేసేశారు. సూరిశాస్త్రికి పడుకోగానే నిద్ర పట్టేసింది.

తెల్లవారుజామున మిల్లు సైరను కూత కూసింది. అందరితోబాటు సూర్యానికీ తెలివచ్చేసింది. ముసలాడికూతురు అందరికీ టీ కాచి ఇచ్చింది. టీ తాగి అల్లుడు మిల్లుకి వెళ్ళిపోయాడు.

''ఒక్కడివి ఇక్కడేటి సేత్తావ్? నాతో రా. వూరు చూద్దుగాని'' అన్నాడు ముసలాడు ఒక క్రరపెట్టె చంకలో పెట్టుకుని. ముసలాడితో బయలుదేరేడు సూర్యం.

ముసలాడు క్రితంరాత్రి టీ తాగిన కుండూ

పాల వెన్నెల

అలపర్తి వెంకటసుబ్బారావు

పాల వెన్నెల...మురి
పాల వెన్నెల!
చిట్టిపాప పెదవిపైన
చిందు వెన్నెల...కను
విందు వెన్నెల!!

పాల వెన్నెల...సర
సాల వెన్నెల!
కలువ కన్నె బుగ్గపైన
కదలు వెన్నెల...ముద
మొదలు వెన్నెల!!

పాల వెన్నెల.. తెలి
పూల వెన్నెల!
పారిజాత విరులపైన
పఱచు వెన్నెల... మై
మఱచు వెన్నెల!!

పాల వెన్నెల...ము
త్యాల వెన్నెల
చకోరాంగకాంకు భువికి
జారు వెన్నెల...హొం
గారు వెన్నెల!!

పాల వెన్నెల...అం
దాల వెన్నెల!
పాప లాటలాడ సాయ
పడెడి వెన్నెల...ముద
మిడెడి వెన్నెల!!

వనస్పతి

...భారతదేశములో ఆహార శుద్ధతకు ప్రమాణముగా ఉంటోంది!

వనస్పతి ఎంతో శుద్ధమైన ఆహారము కనుక భారతదేశములో లక్షలాది మంది జనులు దానిని ప్రతి రోజు వాడతారు. ప్రజలఆరోగ్యమును కాపాడుటకు ప్రభుత్వము మరియు వనస్పతి తయారీదారులు వనస్పతిని అత్యంత శుద్ధమైనదిగా లభించేలా చూచుటకు కఠినమైన పద్ధతులను నియమించేరు. ఆ పద్ధతులకు సరిగా సరిపోయేలా మాత్రమే వనస్పతి తయారుచేయబడుతోంది. అది శుద్ధమైన, ఎంతో శ్రేష్టమైన శాక జిడ్డు పదార్థముగా ఉండేలా నిశ్చయపరచుటకు తయారులో ప్రతి దశలోను అది పరీక్షింపబడుతోంది!

శ్రేష్టమైన శాక నూనెలను శుద్ధీకరించి, చెడు వాసనను తీసివేసి, హైడ్రోజనేట్ చేసి మరియు విటమినులుచేర్చి తయారు చేయబడినదే వనస్పతి. దాని ప్రతి గ్రాము 25 ఇంటర్‌నేషనల్ యూనిట్ల విటమిను 'ఎ' మరియు 2 ఇంటర్‌నేషనల్ యూనిట్ల విటమిను 'డి'తో పుష్టికరముగా చేయబడినది. కనుక వనస్పతి శ్రేష్టమైన పేరుకొన్న జిడ్డుపదార్థము అంత పోషకవంతమైనదీ మరియు మామూలు జిడ్డుపదార్థముల కంటె ఎక్కువ పోషకవంతమైనదీను. అంతేకాకుండా, దాని శుద్ధత మరియు ఆహార విలువ పాడవకుండా గ్యారంటీగా ఉండేలా అది ఆరోగ్యరక్షక పద్ధతులలో డబ్బాలలో ప్యాకువేయబడి సీలు వేయబడుతోంది. ఈ విధముగా ఒక వంటకు వాడే జిడ్డుపదార్థము ఇవ్వాలని మనము కోరే శుద్ధత, నాణ్యత, పోషణలే కాకుండా రుచికరమైన వంట, పొదుపు మరియు వాడుకలో సౌకర్యమును కూడ వనస్పతి యిస్తోంది!

పై సౌకర్యములన్నిటిని కలుగచేస్తోంది కనుక వనస్పతి మన దేశములో లక్షలాది కుటుంబములలో జనప్రియమైన వంటకు వాడే సాధనగా ఉపయోగింపబడుతోంది. నిజానికి గత 30 ఏళ్ళలో చూస్తే వనస్పతి యొక్క వాడకము 30,000 టన్నుల నుండి 3,38,000 టన్నులకు పైగా వరకు ఎక్కువ అయింది!

వ్యావసాయిక, వైజ్ఞానిక మరియు పారిశ్రామిక శాఖల కృషి ఫలితముగా తయారగు వనస్పతి మన దేశములో...మీ యింట్లో... వంటకు వాడుటకు దివ్యమైన జిడ్డు పదార్థముగా ఉంటుంది!

వనస్పతి మరియు అటువంటి జిడ్డు పదార్థములు ప్రపంచమంతటా వాడబడుతున్నాయి!

ఇంకా వివరములకు యీ ఎడ్రసుకు వ్రాయండి:

ది వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా

ఇండియా హౌస్, ఫోర్ట్ స్ట్రీట్,
బొంబాయి-1

IWT-VMA-4282 TF

గూటిలో చిలక

దుకాణంటగ్గర బస్సులోంచి దిగేరు. ఇద్దరూ దుకాణంలో పూరీలు తిన్నారు. అక్కడినుంచి హారిసన్‌రోడ్డులోఉన్న ఒక మార్వాడీ కొట్టులోకి వెళ్ళాడు ముసలాడు. కర్రపెట్టె విప్పేడు. అందులో మంగలి సామానంతా ఉంది. మార్వాడీకి గడ్డం గీశాడు. ఆవిధంగానే చాలాకొట్లకివెళ్ళి వాళ్ళందరికీ గడ్డాలు గీశాడు. కొందరికి క్షౌరం చేశాడు. పన్నెండు గంటలకి ఇద్దరూ ఇంటికి పోయారు. భోజనంచేసి పడుకున్నారు. అల్లుడు భోజనం చేసి మళ్ళీ మిల్లుకి వెళ్ళిపోయాడు. సాయంత్రం అల్లుడు ఇంటికి వచ్చాడు. అందరికీ మళ్ళీ టీ చేసి పెట్టింది కూతురు.

టీ తాగుతూ, "కుర్రోడా, నీ పేరేటి?" అన్నాడు అల్లుడు.

"సూరిశాస్త్రి"

"సూరిశాస్త్రి బాగోలేదు. సూరిబాబు అని పెట్టుకో"

"పేరు సరేగాని సూరిబాబుకి ఏదైనా ఉద్యోగం సూడు మరి" అన్నాడు ముసలాడు.

"అబ్బే! నాబంనేదు! బర్తీలకి టైము కాదిది. మా మిల్లులో మొన్ననే ఏభైమందిని పనిలోంచి తీసేసినారు. నువ్వే ఎక్కడైనా సూడు" అన్నాడు అల్లుడు.

చీకటి పడ్డాక అల్లుడు చీట్లపేక ఆడ్డానికి దగ్గర్లోఉన స్నేహితుడింటికి పోయేడు. ముసలాడు సూర్యాన్ని వంతెన దగ్గరికి తీసుక వెళ్ళాడు. బాగా చీకటిపడ్డదాకా ఇదరూ వచ్చే స్టీమర్లనీ, పోయే స్టీమర్లనీ చూస్తూ నిల్చున్నారు. రాత్రి భోజనంచేసి ముసలాడు మళ్ళీ బయలుదేరేడు ఈవూరు నూనెసీసా చేతిలో పుచ్చుకొని.

"ఎక్కడికి" అనాడు సూర్యం.

"పొద్దున ఎళ్ళిన బాబులికి కాళ్ళు పడతాను, అర్ధరాత్రికుండా దుకాణంకాడ చాతాగి మళ్ళీ ఒస్తాను. నువ్వు తొంగో" అని వెళ్ళిపోయేడు.

మామా అల్లుళ్ళు ఇద్దరూ చాలా ప్రయత్నాలు చేశారుకాని, సూర్యానికి పని దొరకలేదు. ఇంత లేత వయస్సులోని ఎండు కుర్రాడికి పని ఎవరిస్తారు? వాళ్ళింట్లో తిని కూర్చోవడం సూర్యానికి చాలా కష్టంగాఉంది. ముసలాడు వెళ్ళాం మెడలోని నగ అమ్మి లంచంపెట్టి ఉద్యోగం వేయిద్దామని చూసేడు. తీరా ఉద్యోగం అయ్యేవేళకి వయస్సు చాలదు పొమ్మన్నారు.

ఒకరోజు సూర్యం ఒక నిశ్చయానికి వచ్చాడు.

"బాబాయ్. నీ పని నాకు నేర్పు" అన్నాడు.

"నువ్వు సెయ్యేవు సూరిబాబూ" అనాడు ముసలాడు.

"అయితే నేను ఇంట్లోంచి వెళ్ళిపోతాను"

ముసలాడు చివరికి ఒప్పుకున్నాడు. కొన్ని రోజుల తర్వాత సూర్యం కూడా ఒక కర్రపెట్టె పుచ్చుకొని బయలుదేరాడు.

రోజులు నెలలుగా మారేయి.

"బాబాయ్! ఒక మంచి సెలూను బేరానొచ్చింది. తీసుకుందాం" అన్నాడు సూర్యం ఒకరోజు.

"మనకెందుకుసూరిబాబూ ఈ బెడద?" అన్నాడు ముసలాడు. ఇద్దరూ అల్లుణ్ణి సంహా అడిగేరు.

"ఎలాగైనా పంతులు పంతులే! గొర్రెతోక

విన్నాళ్లేనా బతికేది అన్నట్టు ఎన్నిరోజులిలా ఎక్కే గుమ్మం, దిగే గుమ్మం. చేస్తా ఉంటావ్? సూరిబాబు సానా తెలివైనవోడు. ఈ రోజుల్లో బిజినెసులోనే డబ్బుంది మావా! దిగిపోదాం. పైన ఆ భగమంతుడు మనని కాయడా?'' అన్నాడు అల్లుడు.

ఇంట్లో ఉన్న బంగారం అంతా అమ్మి సెలూను కొన్నాడు. "సూరిబాబు క్షౌరశాల" అని పెద్ద అక్షరాలతోనూ, "ఇక్కడ అందముగా క్రాపులు కత్తిరించబడును" అని చిన్న అక్షరాలతోనూ ఇంగ్లీషులో, హిందీలో బంగాళీలోనూ రాయించి బోర్డు పెట్టేడు సూర్యం.

నెలలు సంవత్సరాలుగా మారేయి.

* * *

సూర్యానికిప్పుడు ముప్పై సంవత్సరాలు. అతని కింద ఒక అర డజను క్షౌరశాల లున్నాయి. బాబాయి చచ్చిపోయేడు. అతని భార్య కూడా పోయింది. అల్లుడూ, సూర్యం ఒక పెద్ద బంగళాలో ఉంటు న్నారు.

ఒకనాడు అల్లుడన్నాడు: "సూరిబాబూ! నీకు వయసొచ్చింది. పెళ్లి చేసుకోకూడదూ?'' అని.

సూరిబాబు ఆలోచనలో పడ్డాడు. తన పల్లెటూరు, మేనమామ, బంధువులూ, చిన్ననాటి స్నేహితులూ అంతా ఒక్కసారి జ్ఞాపకం వచ్చేరు.

"సరే అయితే! నేను దేశంవెళ్ళి వస్తాను'' అన్నాడు సూర్యం.

అదే పల్లెటూరు అదే వాతావరణం. ఇన్ని సంవత్సరాలలోనూ ఆ వూరు అట్టే మారలేదు. ఎలక్ట్రిక్ లైట్లు వచ్చాయి. పట్నంనుంచి తన పల్లెకి బండిబాటపోయి కంకరరోడ్డు వచ్చింది.

మేనమామ తల బాగా నెరిసింది. మొఖం ముడతలు పడింది. అరుగుమీద చుట్ట కాలుస్తూ కూర్చున్నాడు. సూటూ, బూటూ వేసిన ఈ పల్లెదొరని ఆయన పోల్చలేదు.

చప్పున చుట్ట పారేసి, లేచి నిల్చుని "ఎవరు బాబూ తమరు?'' అన్నాడు చేతులు కట్టుకొని వినయంగా.

''నేను మామా! సూరిశాస్త్రిని'' అన్నాడు సూర్యం.

ఆ మెల్లకన్ను పోల్చేడు మామ.

''ఔరా సూరిగా! నువ్వట్రా ఇన్ని సంవత్సరాలు ఎక్కడికి పోయేవ్? ఏం చేస్తున్నావ్? నీ కోసం వెతికి వెతికి కాళ్లరిగిపోయేయిరా బాబూ! నువ్వెళ్ళిన దగ్గర్నుంచి నీ అత్త వారంరోజులు పచ్చి మంచినీళ్లు కూడా తాగలేదు. ఇంటిల్లిపాదీ నీకోసం బెంగపెట్టుకు చచ్చాం. ఎన్నాళ్ళ కెన్నాళ్ళకు? లోపలికి రా. ఒసేవ్! మన సూరిశాస్త్రి వచ్చేడే.....''

ఆ రాత్రే భార్యా భర్తలిద్దరూ వంటింట్లో సమావేశమయేరు.

"వీడి అదృష్టం కూలా! కలకత్తాలో మంగలి దుకాణాలు పెట్టాట్ట! ఇంకా నయం. ఊళ్ళో ఈ విషయం ఎవరికీ తెలియదు. ఇప్పుడేం చెయ్యడం?'' అన్నాడు మామ.

"వయస్సు పెరుగుతున్నకొద్దీ మీకు బుద్ధిమాంద్యం కూడా వస్తోంది. వాడక్కడ ఏ దుకాణాలు పెడితే మనకేమండీ? అక్కడిదంతా అమ్మించేయండి. శ్రీకాకుళంలో ఒక మంచి ఇల్లు కొనమాడి అక్కడి కంతా పోదాం. ఇహ ఈ వూళ్ళో మనకేముంది? మళ్ళీ ఆ అప్పులవాళ్లు ఉన్నది కాస్తా పీక్కుపోకముందే ఇక్కడినుంచి కదులుదాం'' అంది ఆయన భార్య.

"వాడు మన మాట వింటాడని నమ్మకమేమిటి''

"అయ్యోరాత! మీ కన్నీ విడమర్చి చెబుతేనే గాని బోధపడదు. మన సావిత్రినిచ్చి పెళ్లి చేసేద్దాం.''

"ఔనేవ్. అది బాగానే ఉందికాని, దానికి నిండా పదిహేనేళ్లైనా లేవు. పైగా వీడి నలుపూ, మెల్లకన్నూ చూసి అది ఒప్పుకుంటుంది?''

"ఒప్పుకోకపోతే పాలుగు మొట్టికాయలుపెట్టి, మెడ వంచి పుస్తె కట్టిస్తాను. అయినా దాని సలహా అడిగి చేస్తామటండీ పెళ్లి? దాన్ని ఒప్పించే పూచి నాది. మీరుమాత్రం వీడ్ని మెల్లిగా లొంగదీసి, ఊళ్లో ఎవరికీ ఇలా మంగలి దుకాణాలు పెట్టావని చెప్పవద్దనండి. ఏదో వ్యాపారం చేస్తున్నా ననమనండి.''

"సరే అయితే'' అన్నాడు మేనమామ.

అత్తగారు వంటింట్లోంచి చావడిలోకివచ్చి,

ఓ న్యాయవాది, సాక్షుల మధ్య ఇలా సంభాషణ జరిగింది.

"మీ కిటికీ పగలగొట్టిన రాయి నా రెండు పిడికిళ్ళంత ఉంటుందా?''

"ఇంకా పెద్దదండీ!''

"నా తలకాయంత ఉంటుందా?''

"సైజు అంతే కాని అంత మందం కాదండీ!'' సాక్షి ఆలోచించి సమాధానం చెప్పాడు.

రాఘవరావు (బందరు)

''ఏమే సావిత్రీ! అలా మొద్దులాగ కుర్చోపోతే బావకి ఏం కావాలో ఏమిటో అడగరాదూ? ఇదుగో! ఈ తాంబూలం తీసుకెళ్ళి బావకి ఇచ్చిరా'' అంది ఎంతో గోముగా.

సూరిశాస్త్రి కలకత్తాలోని తన షాపుని రెండు లక్షల రూపాయలకి అల్లుడికి అమ్మేశాడు. భార్య, తనూ, అత్తగారూ, మామగారూ శ్రీకాకుళంలో స్థిరపడ్డారు.

రెండు మూడు కంపెనీల ఏజన్సీలు తీసుకున్నాడు. రెండు లారీలు కొన్నాడు. ఇంటిముందు: "ఆర్. సూరిశాస్త్రి, ప్రొప్రైటర్ సూరిశాస్త్రి ఏజన్సీ అండ్ సూరిశాస్త్రి ట్రాన్స్‌పోర్ట్'' అని బోర్డు పెట్టాడు.

* * *

సూరిశాస్త్రికి కూతురు పుట్టింది. పెద్దదయింది. విశాఖపట్నంలో బి. ఏ. చదువుతోంది. వేసంగి శలవులకు ఇంటికి వచ్చింది.

ఒకనాడు సూర్యం భార్యతో "సావిత్రీ! దీనికి పెళ్లి ఈడు వచ్చింది. బి. ఏ. పూర్తి చేసింది కదా? ఇహ దీని కేదైనా మంచి సంబంధం చూడాలి'' అన్నాడు.

"అదే మీతో చెబుదామనుకుంటున్నాను. ఈకాలం పిల్లల సంగతి మీకు తెలుసుగా? దానితో నిన్ననే ఈ ప్రస్తావన ఎత్తేను. అది ఎవరో కుర్రవాణ్ణి కాలేజీలో ప్రేమించిందట. వాణ్ణి తప్ప మరో కణ్ణి చేసుకోదట.'' అందామె.

సూరిశాస్త్రికి కొంచెం కోపం వచ్చింది.

"ఊ. వ్యవహారం ఇంతవరకూ వచ్చిందన్నమాట. ఏదీ? అమ్మాయిని పిలు'' అన్నాడు.

అమ్మాయి వచ్చింది.

''ఏమమ్మా సరూ! మీ అమ్మతో ఇప్పుడే నీ పెళ్లి ప్రస్తావన తెచ్చాను. నువ్వెవర్నో ప్రేమించావని చెప్పేవట. ఆ కుర్రవాడి వివరాలు నాకు కొంచెం చెబుతావూ?''

కుమార్తె చెక్కిళ్ళు కొంచెం ఎరుపెక్కేయి.

"సుకుమార్! విశాఖపట్నంలోనే ఉంటున్నాడు డాడీ! మెడిసిన్ చదువుతున్నాడు. అతని ఎడ్రస్ నీకు రాసి యిస్తాను.'' అని మళ్లీ సిగ్గొచ్చి అక్కడి నించి వెళ్లిపోయింది.

కుమార్తె చిరునామా రాసి యిచ్చింది. సూరిశాస్త్రి విశాఖపట్నం ప్రయాణమయ్యాడు. రెండు రోజులు గడిచేయి. తల్లీ, కూతురూ ప్రొద్దుగూకులు రాముల కబుర్లు చెప్పుకుంటున్నారు. ఇంట్లోకి రావడమే విసురుగా వచ్చేడు సూరిశాస్త్రి. మొఖం ధుమధుమలాడుతూ ఉంది.

"ఏమయిందండీ?'' అంది భార్య.

"నా పిండాకూడు అయింది'' అన్నాడు.

"ఏం డాడీ? సుకుమార్ ఒప్పుకోలేదా?'' అంది కూతురు కన్నీళ్లతో.

''నోర్ముయ్. ఈ అనర్థం అంతా నీనించే వచ్చింది. ఏ అడ్డగాడిద దొరికితే వాణ్ణి ప్రేమించేయడమే? కాస్త మంచి, చెడ్డా చూసుకోవద్దూ?''

"ఏం? ఆ అబ్బాయి చేసుకోనన్నాడా?''

"ఎందుకంటాడూ?''

"అబ్బాయి మీకు నచ్చలేదా?''

"అబ్బాయికేం? విక్టోరియంలా గున్నాడు'' అన్నాడు సూరిశాస్త్రి నిట్టూరుస్తూ ఒక సోఫాలో కూలబడి.

"మరి? వాళ్లకి ఆస్తిపాస్తులు లేవా?''

"ఆస్తిపాస్తుల కేం లోటు? వాళ్ల నాన్న జడ్జీ పని చేసి రిటైరు అయ్యాడు. స్వంత బంగళా ఉంది. ఇంటినిండా నౌకర్లూ, చాకర్లూ ....''

"హోహో! అయితే కట్నం దగ్గర పేచీ వచ్చి ఉంటుంది. చూడండీ. మనకి ఒక్కగా నొక్క కూతురు. కాస్త కట్నం ఎక్కువ యిచ్చినా అన్ని విధాలా బాగున్న ఇలాంటి సంబంధం ......''

"అబ్బా! అదికాదే. ఆ అబ్బాయి దమ్మిడీ కట్నం లేకుండా చేసుకుంటానన్నాడు.''

"అయితే మరేమిటి అడ్డు?''

"అడ్డా, అడ్డున్నరా? వాళ్ల పూర్వీకులు మంగలి పని చేశారుటే! ఖర్మ!'' అని సూరిశాస్త్రి దిగాలుగా సోఫాలో కేరబడిపోయేడు. ★